




బుధవారం 8-4-2026 పేజీలు : 6

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

# సందర్భంగా 5కే రన్..

ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:

సంగారెడ్డి, ఏప్రిల్ 7,2026 : ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ 5కే రన్ కార్యక్రమం మెడికల్ కాలేజీ నుండి ఐబి వరకు కొనసాగింది .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ... ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు పలు ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఆరోగ్యకరమైన జీవన విధానం ద్వారా మాత్రమే వ్యక్తిగతంగా, సామాజికంగా అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. సాధారణంగా 40-50 ఏళ్ల తర్వాతే ఆరోగ్యంపై శ్రద్ధ పెరుగుతుందని, కానీ ప్రస్తుత యువత ముందుగానే ఆరోగ్యంపై దృష్టి సారించడం..

మిగతా 6లో...

## రిజిస్ట్రేషన్ కార్యాలయంలో

# అవినీతి

- ప్రభుత్వ భూములను మార్చేస్తున్న సంబంధిత అధికారులు
- హద్దులు మార్చే డబుల్ రిజిస్ట్రేషన్ చేస్తున్న అధికారులు
- బ్రోకర్ల చేతివాటం అధికారులకు మూటల ముడుపు
- రెక్టిఫికేషన్ పేరుతో భూదందాలు అధికారులకు కాసుల పండుగ
- డాక్యుమెంటరీ ఇష్టారాజ్యం తోనే డబ్బులు రిజిస్ట్రేషన్ల దందా




మనోహరాబాద్, ఏప్రిల్ 07 ( ప్రజా జ్యోతి ):

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలో బ్రోకర్ల చేతివాటంతో అధికారులకు కాసుల పంట పండుతుందని పలు విమర్శలు వినిపిస్తూనే ఉన్నాయి. హైదరాబాద్ కు దగ్గరలో ఉన్న కళ్ళకల్, కూచారం, ముప్పిరెడ్డిపల్లి, కొండాపూర్, గ్రామాల రైతుల భూములను కొందరు బ్రోకర్లు రెక్టిఫికేషన్ పేరుతో హద్దులు మార్చి అక్రమ భూదందాలకు పాల్పడుతున్నారని సమాచారం. బ్రోకర్ల చేతివాటం అధికారుల ముడుపులు చెల్లించుకోవడం మెదక్ జిల్లాలో మనోహరాబాద్ మండల్ గ్రామ శివారులో ఉన్న వెంచర్ల పరిస్థితులు పై జరుగుతున్న పరిణామాలు. రోజురోజుకు బకాసుర్లు చెలరేగిపోతున్నారు ప్రభుత్వ భూములను ..

మిగతా 3లో...





## ప్రకృతి వ్యవసాయంపై నీతి ఆయోగ్

# సూచనలు జీవ అమృతం

# ప్రకృతి సేద్యంపై సలహాలు

- ప్రొఫెసర్ రమేష్ చంద్ వ్యవసాయ ఆర్థిక వేత్త
- వ్యవసాయ రైతులకు. ప్రకృతి సేద్యం జీవామృతం పై అవగాహన శిక్షణ
- 48 గంటల పులిస్తే చాలు జీవామృతం ఎరువు తయారవుతుంది

4 లో..



# అగ్నిమాపక భద్రతపై కఠిన తనిఖీలు

- పరిశ్రమలు, విద్యాసంస్థలు, వాణిజ్య భవనాలపై ప్రత్యేక డ్రైవ్ ప్రారంభం

పటాన్ చెరు/ప్రజాజ్యోతిః

జిల్లాలో అగ్నిప్రమాదాలను నివారించడం, ప్రజల ప్రాణాలు మరియు ఆస్తులను రక్షించడం లక్ష్యంగా తెలంగాణ ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్, ఎమర్జెన్సీ అండ్ సివిల్ డిఫెన్స్ విభాగం ప్రత్యేక అగ్నిమాపక భద్రత తనిఖీ కార్యక్రమాన్ని ప్రారంభించింది.

మిగతా 2లో...

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక్క 135వ జయంతి పురస్కరించుకొని కరపత్రం ఆవిష్కరణ

**జహీరాబాద్, ఏప్రిల్ 07(ప్రజా జ్యోతి న్యూస్):** భారతరత్న బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బహుజనులో ఉన్నతి కోసం నిరంతరం శ్రమించిన మానవతావాది కార్మికుల హక్కుల కోసం పోరాడిన సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా స్థానిక అంబేద్కర్ భవన్లో కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ డి శ్రీనివాస్ కో కన్వీనర్లు డి ఇస్మాలప్ప రామ్ తీర్థ నరసింహులు బీ మచ్చేందర్ ట్రెజరర్ డి కృష్ణ మరియు సలహాదారులు మొగులయ్య గౌతం రామచందర్ భీమ వంశీ బి నర్సయ్య ఎల్ జనార్దన్ అనంతరావు మాదినం అంజయ్య కే బిచ్చయ్య డి విటల్ పొట్టుపల్లి బాలరాజ్ మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.



# పటాన్‌చెరులో సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

**-అవసరమైన ప్రతి కుటుంబానికి సహాయం అందేలా కృషి**

**-నియోజకవర్గ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్**

**పటాన్‌చెరు/ప్రజాజ్యోతి:** నియోజకవర్గానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ తన నివాసంలో అందజేశారు. మొత్తం 18 మంది లబ్ధిదారులకు రూ. 7,29,000 మొత్తాన్ని పంపిణీ చేశారు. స్థానిక నాయకులు, ప్రజల సమక్షంలో అందజేశారు లబ్ధిదారులను వ్యక్తిగతంగా పలకరించి చెక్కులు అందజేసిన కాట శ్రీనివాస్ గౌడ్, ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయం ప్రజల జీవితాల్లో ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తోందన్నారు. ముఖ్యంగా వైద్య అత్యవసర పరిస్థితుల్లో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ సహాయం అందేలా తన వంతు కృషి చేస్తానని, ప్రజల సంక్షేమం తమకు అత్యంత ప్రాధాన్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా పారదర్శకంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని



తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమకు అందిన ఆర్థిక సహాయంపై హర్షం వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా కష్టకాలంలో ఆదుకున్నందుకు ప్రభుత్వం, స్థానిక నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సహాయం తమకు ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందని అన్నారు.

# అగ్నిమాపక భద్రతపై కఠిన తనిఖీలు

**-పరిశ్రమలు, విద్యాసంస్థలు, వాణిజ్య భవనాలపై ప్రత్యేక డ్రైవ్ ప్రారంభం**

**పటాన్ చెరు/ప్రజాజ్యోతి:** జిల్లాలో అగ్నిప్రమాదాలను నివారించడం, ప్రజల ప్రాణాలు మరియు ఆస్తులను రక్షించడం లక్ష్యంగా తెలంగాణ ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్, ఎమర్జెన్సీ అండ్ సివిల్ డిఫెన్స్ విభాగం ప్రత్యేక అగ్నిమాపక భద్రత తనిఖీ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం ద్వారా పరిశ్రమలు, నివాస భవనాలు, విద్యా సంస్థలు, వాణిజ్య సముదాయాల్లో భద్రతా ప్రమాణాల అమలును క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి బి. నాగేశ్వరరావు వెల్లడించారు. ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా ప్రతి వారం ముందస్తు సమాచారం ఇచ్చి సంబంధిత యాజమాన్యాలకు నోటీసులు జారీ చేస్తున్నామని, నేషనల్ బిల్డింగ్ కోడ్ (ఎన్‌బీసీ) నిబంధనల ప్రకారం అగ్నిమాపక పరికరాల ఏర్పాటు, నిర్వహణ, పనితీరు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నామని తెలిపారు. ఈ చర్యల ద్వారా ప్రమాదాల అవకాశాలను ముందుగానే తగ్గించడమే లక్ష్యమని చెప్పారు. మంగళవారం పటాన్‌చెరు అగ్నిమాపక అధికారులతో కలిసి పటాన్‌చెరు, ఐడీఏ పశామైలారం ప్రాంతాల్లోని ఎం/ఎస్ న్యూల్యాండ్ లాబొరేటరీస్ లిమిటెడ్, యూనిట్-××, మరియు ఎం/ఎస్ క్రామ్సన్ రీసెర్చ్ పార్క్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలను తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో భాగంగా అగ్నిమాపక పరికరాల అందుబాటు, పనితీరు,



అత్యవసర నిష్క్రమణ మార్గాలు, అలారం వ్యవస్థలు వంటి అంశాలను పరిశీలించారు. సంస్థల సిబ్బందికి అగ్నిప్రమాదాల నివారణ, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలు, భద్రతా ప్రమాణాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. కొన్ని సంస్థల్లో పరికరాలు సరిగా పనిచేయకపోవడం, నిర్వహణలో లోపాలు ఉన్నట్లు గుర్తించామని, వాటిని వెంటనే సరిచేయాలని యాజమాన్యాలకు కఠిన ఆదేశాలు జారీ చేశామని చెప్పారు. అదేవిధంగా, అన్ని భద్రతా ప్రమాణాలు పూర్తిగా అమలు చేసిన తర్వాత మాత్రమే నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ (ఎన్ఓసీ) కోసం ఫైర్ విభాగాన్ని సంప్రదించాలని సూచించారు. నిబంధనలు పాటించని సంస్థలపై అవసరమైతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పారిశ్రామిక యాజమాన్యాల్లో అగ్నిమాపక భద్రతపై అవగాహన పెంపొందించడం, ప్రమాదాలను ముందుగానే నివారించడం, ప్రాణనష్టం, ఆస్తి నష్టం తగ్గించడం ఈ ప్రత్యేక డ్రైవ్ ప్రధాన ఉద్దేశ్యమని నాగేశ్వరరావు స్పష్టం చేశారు. జిల్లాలో అగ్నిమాపక భద్రతా నియమాలు కచ్చితంగా అమలవుతున్నాయో లేదో నిర్ధారించేందుకు ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

# గీతంలో పీహెచ్.డీ. ప్రవేశాలు

**-ఆర్కిటెక్చర్, ఇంజనీరింగ్, మేనేజ్ మెంట్, ఫార్మసీ, హ్యుమానిటీస్, లాలో ఫుల్-టైమ్ కోర్సులు**

**పరిశ్రమ నిపుణులు**

**- శాస్త్రవేత్తల కోసం ఎక్స్ ట్రామ్యూరల్ పీహెచ్.డీ. ప్రోగ్రామ్**

**పటాన్ చెరు/ప్రజాజ్యోతి:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్, బెంగ ళూరు, విశాఖపట్నంలో నెలకొని ఉన్న మూడు ప్రాంగణా లలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను పీహెచ్.డీ. ప్రోగ్రామ్ లలో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తోందని పరిశోధన, అభివృద్ధి డైరెక్టర్ ప్రొఫెసర్ రామగోపాల్ మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. ఆర్కిటెక్చర్, ఇంజనీరింగ్, సైన్స్, మేనేజ్ మెంట్, ఫార్మసీ, హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, న్యాయశాస్త్రం (లా) వంటి విభిన్న విభాగాలలో ఫుల్-టైమ్ అభ్యర్థులకు ప్రవేశాలు అందుబాటులో ఉన్నాయన్నారు. పరిశ్రమ నిపుణులు, శాస్త్రవేత్తల కోసం రూపొందించిన ఎక్స్ ట్రామ్యూరల్ పీహెచ్.డీ. ప్రోగ్రామ్ -- ఇంజనీరింగ్, సైన్స్, ఫార్మసీ విభాగాలలో అందుబాటులో ఉందని ఆయన తెలియజేశారు. సంబంధిత మాస్టర్స్ డిగ్రీ (కనీసం 55 శాతం మార్కులు), కనీసం 75 శాతం మార్కులతో నాలుగేళ్ల బ్యాచిలర్స్ డిగ్రీ, లేదా ఎం.ఫిల్. అర్హత ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేయడానికి అర్హులని ప్రొఫెసర్ రామగోపాల్ పేర్కొన్నారు. ఫలితాల కోసం ఎదురు చూస్తున్న చివరి ఏడాది పోస్ట్ గ్రాడ్యుయేట్, అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. గీతం రీసెర్చ్ అడ్మిషన్స్ టెస్ట్ దాని తరువాత జరిగే ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక ప్రక్రియ ఉంటుందన్నారు. జాతీయ స్థాయి పరీక్ష స్కోర్లు ఉన్న అభ్యర్థులకు రాత పరీక్ష నుంచి మినహాయింపు ఉంటుందని, వారిని నేరుగా ఇంటర్వ్యూకు పిలుస్తామని ఆయన వివరించారు. ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ మే 11, 2026 అని ప్రొఫెసర్ రామగోపాల్ తెలిపారు, ప్రవేశ పరీక్షలు మే 23న (ఆన్ లైన్ లో), మే 30న (ప్రత్యక్షంగా) జరుగుతాయని, ప్రోగ్రామ్ ఆగస్టు 24, 2026న ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. అర్హత కలిగిన ఫుల్-టైమ్ పీహెచ్.డీ. పరిశోధకులకు మూడు సంవత్సరాల వరకు నెలకు రూ. 33 వేల ఫెలోషిప్ తో పాటు, అధునాతన పరిశోధనా సౌకర్యాలు, సహకారాలు, అకడమిక్ మద్దతును గీతం అందిస్తుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు గీతం అధికారిక పోర్టల్ లో దరఖాస్తు చేసుకోవాలని డైరెక్టర్ సూచించారు. ఇతర వివరాల కోసం 0891-2866411 ను సంప్రదించాలని, లేదా ఈ-మెయిల్ చేయాలన్నారు.

# ఆర్థిక సాయం అందజేత

**శివ్వంపేట ప్రజా జ్యోతి ఏప్రిల్ 07:** శివ్వంపేట మండలం గుండ్లపల్లి గ్రామానికి చెందిన చాకలి రమేష్ మల్లిక వివాహానికి పుస్తె మెట్టెలకు 10000 పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన శివ్వంపేట మాజీ పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి, గుండ్లపల్లి సర్పంచ్ పెంజర్ల మమత నరసింహా యాదవ్ చేతుల మీదుగా వారికి అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సత్యనారాయణ ముదిరాజ్, వార్డ్ మెంబర్స్ సదానందం ముదిరాజ్, మస్నూరి పరుశురాం, ఉప్పునూతల సత్యనారాయణ గౌడ్, దత్తాత్రేయ గౌడ్, బజారి శ్రీనివాస్ రెడ్డి, ఎలుకంటి వినోద్ కుమార్, బోళ్ల మహేష్, గడ్డం శంకర్, ప్రభాకర్ రెడ్డి, ఉప్పునూతల శివ గౌడ్, ఖాదర్ బాషా, బజారి కృష్ణారెడ్డి, బోల సిద్ధు, ఎలుకంటి వెంకటేష్, విట్టల్, గ్రామస్తులు పాల్గొన్నారు.



## పేదవారికి అండగా సీఎంఆర్ఎఫ్

### -చిలుముల సుహాసిని రెడ్డి

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఏప్రిల్ 07;**

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన మెదక్ జిల్లా



గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి,మెదక్ జిల్లా అధికార ప్రతినిధి బండారి గంగాధర్ శివ్వంపేట మండలం గూడూరు గ్రామంలో బోయిని కొమరమ్మ 46500 రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి విడుదలైన సీఎంఆర్ చెక్కును లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా చిలుముల సుహాసిని రెడ్డి,బండారి గంగాధర్ మాట్లాడుతూ అనారోగ్యం,ప్రమాదాలు తదితర కారణాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు సీఎం ఆర్ఎఫ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ప్రభుత్వం వైద్య చికిత్సల కోసం పెద్ద మొత్తంలో ఖర్చు చేయలేని నిరుపేదలకు ప్రభుత్వం అండగా నిలబడడం ప్రభుత్వం అండగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాధాకృష్ణ శ్రీశైలం యాదవ్ దడిగ నరేష్,కొండి దుర్గేష్,శ్రీనివాస్ రెడ్డి. శంకర్ గౌడ్,చందు,చిన్న యాదవ్, లబ్ధిదారులు తదితరులు ఉన్నారు,

## అంగరంగ వైభవంగా బేతాళ స్వామి ఎడ్ల బండ్ల ప్రదక్షణ

### వేలాదిగా తరలివచ్చిన భక్తులు

**అల్లాదుర్గం ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి):**అల్లాదుర్గం.. మెదక్ జిల్లాలోని



ఏడుపాయల జాతర తర్వాత రెండో అతిపెద్ద జాతర అయిన అల్లాదుర్గం బేతాళ స్వామి జాతర ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. జాతర ఉత్సవాలలో భాగంగా మంగళవారం ఐదవ రోజు ప్రధాన ఘట్టమైన ఎడ్లబండ్ల ప్రదక్షణ అంగరంగ వైభవంగా జరిగింది. స్థానిక భక్తులే కాకుండా, వివిధ గ్రామాల కు చెందిన భక్తులు ఎడ్ల బండ్లను పోటాపోటీగా వివిధ రకాలుగా సుందరంగా అలంకరించి డప్పు వాయిద్యాలు, ఆటపాటలతో గ్రామపుర వీధుల గుండా స్వామి వారి ఆలయానికి చేరుకొని బేతాళ స్వామికి గోవిందా.. గోవిందా అంటూ భక్తి పారవశ్యంతో స్మరించుకుంటూ వివిధ రకాల ఆట పాటలు, విన్యాసాలతో ఆలయం చుట్టూ ఐదు ప్రదక్షిణలు చేసి స్వామివారికి ఎడ్లబండ్ల మొక్కులు చెల్లించుకున్నారు. ఉత్సవాలను తిలకించడానికి చుట్టుప్రక్కల ప్రాంతాల ప్రజలే కాకుండా కర్ణాటక మహారాష్ట్ర నుండి భారీ సంఖ్యలో వేలాదిగా ప్రజలు తరలివచ్చారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా అసౌకర్యం ఆలయ కమిటీ పలు ఏర్పాట్లుచేసింది. సిఐ రేణుక రెడ్డి, ఎస్సై శంకర్ ఆధ్వర్యంలో జాతర ఉత్సవాలను ప్రశాంతంగా జరిపేందుకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. వేలాది మంది భక్తులు తరలి రావడంతో ఆలయ ప్రాంగణం జన జాతరగా కిక్కిరిసిపోయింది.

## సురక్షిత ఆహారంతోనే ఆరోగ్యం

### న్యాయ, వైద్య నిపుణుల సూచన

**నర్సాపూర్ ఏప్రిల్ 7 (ప్రజాజ్యోతి):** ప్రతి ఒక్కరూ పౌష్టికాహారాన్ని




అలవర్చుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని న్యాయ, వైద్య నిపుణులు సూచించారు. అంతర్జాతీయ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మంగళవారం నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏజీపీ శ్రీధర్ రెడ్డి, డా.నవీన్, న్యాయవాది స్వరూప రాణి మాట్లాడుతూ.. కలుషిత ఆహారానికి దూరంగా ఉండి, వ్యాయామం చేయడం అలవర్చుకోవాలన్నారు. సీజనల్ పండ్లు తీసుకోవడం ద్వారా ప్రాణాంతక వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. దురలవాట్ల వల్ల ఆరోగ్యాన్ని పాడుచేసుకోవద్దని, అనారోగ్యం కలిగితే వెంటనే ఆసుపత్రిలో చికిత్స పొందాలని కోరారు. న్యాయవాదులు బేగ్, నవరతన్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అవినీతి

- ప్రభుత్వ భూములను మార్చేస్తున్న సంబంధిత అధికారులు
- హద్దులు మార్చే డబుల్ రిజిస్ట్రేషన్ చేస్తున్న అధికారులు
- బ్రోకర్ల చేతివాటం అధికారులకు మూటల ముడుపు
- రెక్టీఫికేషన్ పేరుతో భూదందాలు అధికారులకు కాసుల పండుగ
- డాక్యుమెంటరీ ఇష్టారాజ్యం తోనే డబ్బులు రిజిస్ట్రేషన్ల దందా







**మనోహరాబాద్, ఏప్రిల్ 07 ( ప్రజా జ్యోతి ):** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలో బ్రోకర్ల చేతివాటంతో అధికారులకు కాసుల పంట పండుతుందని పలు విమర్శలు వినిపిస్తూనే ఉన్నాయి. హైదరాబాద్ కు దగ్గరలో ఉన్న కళ్ళకల్, కూచారం, ముప్పిరెడ్డిపల్లి, కొండాపూర్, గ్రామాల రైతుల భూములను కొందరు బ్రోకర్లు రెక్టిఫికేషన్ పేరుతో హద్దులు మార్చి అక్రమ భూదందాలకు పాల్పడుతున్నారని సమాచారం. బ్రోకర్ల చేతివాటం అధికారుల ముడుపులు చెల్లించుకోవడం మెదక్ జిల్లాలో మనోహరాబాద్ మండల్ గ్రామ శివారులో ఉన్న వెంచర్ల పరిస్థితులు పై జరుగుతున్న పరిణామాలు. రోజురోజుకు బకాసుర్లు చెలరేగిపోతున్నారు ప్రభుత్వ భూములను చూడకుండా హద్దులు మార్చే అధికారులతో చేతులు కలిపి కోట్లాది రూపాయలు వేచించు పని చేసి పెడతానే అధికారుల మాటలతో భూదందాలు కొనసాగుతున్నాయి. ఒక్కసారి మనోహరాబాద్ మండల్ అధికారులపై ఏసీబీ తనిఖీలు చేసినట్లయితే ప్రభుత్వ ఆదాయం మిగులుతుందా అనే అంశంపై పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్ కూతవీడు దూరంలో ఉన్న మనోహరాబాద్ కు ఏ అధికారి రావాలన్నా కోర్టులో పిటిషన్ వేసి లేదా అధికార పార్టీలో ఉన్న మినిస్టర్ తో చేతులు కలుపుకొని అనుకున్న పైకం ఇచ్చి సీటు దక్కించుకునే ప్రయత్నం చేస్తున్నారని పలు ఆరోపణలు ఉన్నాయి. అయినా అధికారులు ఇక్కడ మీడియాని ఏదైనా వార్తలు రాస్తే వక్రీకరిస్తారు మీడియాకు సమాచారం లేకుండానే తనదైన శైలిలో సమావేశాలు ఏర్పాటు చేస్తారు. ఎందుకంటే నేను డబ్బులు ఖర్చు పెట్టి సీట్లో కూర్చున్నాను అహంకారం మనోహరాబాద్ మండల్ లో అధికారులకు ఉన్న ఈగో అని చెప్పుకోవచ్చు అంటున్నారు పలువురు. ఇలా రైతులను మోసం చేస్తున్న బ్రోకర్లపై చర్యలు చేపట్టకుండా డాక్యుమెంట్లు చేస్తున్న వారి చేతివాటం ఎక్కువగా ఉందని ఈ హద్దులు మార్చి రెక్టిఫికేషన్ పేరుతో డినాములను సృష్టించుకుని భూ దందాలు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి అయినా జిల్లా కలెక్టర్ మాత్రం పట్టించుకోకపోవడం మరో విశేషమని పలువురు విమర్శలు చేస్తున్నారు. డాక్యుమెంటర్ల చేతివాటంతో అధికారుల వరకు బ్రోకర్లతో ఇష్టగోషిగా వ్యవహరిస్తున్న ఈ భూ దందాలపై చర్యలు చేపట్టాల్సిన అధికారులు మౌనం ఎందుకు పాటిస్తున్నారని అర్థం కావడం లేదు. ఒక్క నాల కన్వెన్షన్ చేస్తే అనుకున్నంత డబ్బు వస్తే చాలు అన్న విధంగా మనోహరాబాద్ అంటే మనీ అని అధికారులు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.





# సమస్యల పరిష్కారం కోరుతూ జాతీయ రహదారిపై బైఠాయింపు




**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్7:** మండల కేంద్రంలోని గిరిజన గురుకుల వసతి గృహంలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విద్యార్థులు మంగళవారం రోడ్డెక్కారు. జాతీయ రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించడంతో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. విద్యార్థుల ఆరోపణల ప్రకారం, వసతి గృహంలో కనీస సదుపాయాలు లేకపోవడంతో పాటు మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని తెలిపారు. ఈ విషయాన్ని ప్రశ్నించినందుకు ప్రిన్సిపల్ ఫణి కుమార్, ఉపాధ్యాయుడు ఉదయ్ కుమార్ తమను వేధిస్తున్నారని ఆరోపించారు. అంతేకాకుండా, కులం పేరుతో దూషిస్తూ మానసికంగా, శారీరకంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకుని ప్రిన్సిపల్, ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఆందోళనతో జాతీయ రహదారిపై ట్రాఫిక్ స్తంభించగా, సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని విద్యార్థులను సమాధానపరిచారు. అధికారులతో చర్చించి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు ఆందోళనను విరమించారు.



# ప్రకృతి వ్యవసాయంపై నీతి ఆయోగ్ సూచనలు జీవ అమృతం ప్రకృతి సేద్యం పై సలహాలు

**- ప్రొఫెసర్ రమేష్ చంద్ వ్యవసాయ ఆర్థిక వేత్త**

**-వ్యవసాయ రైతులకు. ప్రకృతి సేద్యం జీవామృతం పై అవగాహన శిక్షణ**

**-48 గంటల పులిస్తే చాలు జీవామృతం ఎరువు తయారవుతుంది**



**కల్హే ర్. 7.ఏప్రిల్. ప్రజా జ్యోతి:**
సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం లోని మండలాలలో జీవ అమృతం ఎరువులు ప్రకృతి సహజసిద్ధమైన పంటలను పండించే విధానాలపై ప్రొఫెసర్ రమేష్ అందించిన అమూల్యమైన వివరాలను వారి యొక్క కరదీపిక ద్వారా కొంత సమాచారం రైతులకు అందించడానికి కృషి చేయుచున్నాము. నారాయణఖేడ్ మండల కేంద్రంలోని పలు మండలాలలో జీవ అమృతం వాటి వలన లాభాలు. జీవ అమృతాన్ని తయారు చేసే విధానం సహజసిద్ధమైన ప్రకృతి పంటలు పండించడానికి అవసరానికి కావలసిన పరికరములు వాటి యొక్క నాణ్యత వాటిని ఉపయోగించే పద్ధతి కొరకు కొంత శిక్షణ ఇక్కడి రైతులకు అందిస్తే మంచి ఫలితాలు వస్తాయని రైతులు తెలుపుచున్నారు. సేద్య పద్ధతులపై ప్రామాణిక శిక్షణా మాన్యువల్‌ను వెలువరించిన నీతి ఆయోగ్ రకాల పంటల్లో ప్రకృతి సేద్య పద్ధతులపై శిషణ..రసాయనిక-సేంద్రియ-ప్రకృతి సేద్యాల మధ్య వ్యత్యాసాలపైనా వివరణప్రకృతి వ్యవసాయాన్ని దేశవ్యాప్తంగా విస్తృతంగా వ్యాప్తిలోకి తేవాలన్న లక్ష్యంతో సమగ్రమైన ట్రైనింగ్ మాన్యువల్‌ను కేంద్ర ప్రభుత్వ సంస్థ నీతి ఆయోగ్ ఇటీవలే వెలువరించింది. 'రైతులకు సాధికారత కల్పించటం: ప్రకృతి వ్యవసాయ శిక్షణా కిట్ - ఉత్తమ పద్ధతుల మార్గదర్శిని' పేరుతో రూపొందించారు. ప్రకృతి సేద్య మూల సూత్రాలతో పాటు.. ముఖ్యమైన 22 రకాల పంటల సాగులో క్షేత్రస్థాయిలో ఆచరించదగిన ప్రామాణిక ప్రకృతి సేద్య పద్ధతులను పొందుపరిచారు. నీతి ఆయోగ్ వ్యవసాయం-సాంకేతిక విజ్ఞాన విభాగం ప్రోగ్రామ్ డైరెక్టర్ డాక్టర్ నీలం పటేల్, కన్సల్టెంట్ పరిమల్ బనఫర్ ఆధ్వర్యంలో నిపుణుల బృందం దీన్ని రూపొందించింది.రైతులు, విస్తరణ సిబ్బంది, విధాన నిర్ణేతలకు సుస్థిర వ్యవసాయ విస్తరణ దిశా నిర్దేశం చేయటానికి ఈ శిక్షణా మాన్యువల్, ఉత్తమ ప్రకృతి సేద్య పద్ధతులకు అక్షర రూపం ఇచ్చినట్లు నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ సుమన్ బెరీ పేర్కొన్నారు. డాక్టర్ నీలం పటేల్ ఇలా అన్నారు: 'దేశవ్యాప్తంగా రైతులు అనుసరిస్తున్న ప్రకృతి సేద్య పద్ధతులు, ఆవిష్కరణలు, సంప్రదాయ విజ్ఞానంతో పాటు వివిధ రాష్ట్ర ప్రభుత్వాల ప్రకృతి సేద్య అనుభవాల ఆధారంగా ఈ శిక్షణా మాన్యువల్‌ను రూపొందించాం.దేశంలో సుస్థిర వ్యవసాయాన్ని విస్తరింపజేయటంలో ఇదొక కీలక ముందడుగు'. ప్రకృతి వ్యవసాయ వారసత్వాన్ని సుసంపన్నం చేసిన సుభాష్ పాలేకర్ (మహారాష్ట్ర), ఎల్. నారాయణరెడ్డి (కర్ణాటక), శ్రీపాద దబోల్కర్, జి. నమ్మాళ్వార్ (తమిళనాడు), దీపక్ సచ్దే (మధ్యప్రదేశ్), భాస్కర్ సావే (గుజరాత్)ల సేవలను ఇందులో ప్రస్తుతించారు. దేశవ్యాప్తంగా ప్రకృతి సేద్య పథకాలు అమలవుతున్నాయని, 9.4 లక్షల హెక్టార్లలో సుమారు 10 లక్షల మంది రైతులు ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారని ఇందులో పేర్కొన్నారు.అధిక దిగుబడి.. అధిక నికరాదాయం!వరిని వరుసగా 4 ఏళ్లు ప్రకృతి వ్యవసాయం (ప్ర.వ్య.)లో పండిస్తే 2023 ఖరీఫ్‌లో ఎకరానికి 33.75 క్వింటాళ్ల ధాన్యం దిగుబడి వచ్చింది. రసాయన వ్యవసాయం (ర.వ్య.)లో 31.5 క్వింటాళ్లు వచ్చింది. ఈ రెండు ధాన్యాలను క్వింటా రూ.2,040కే విక్రయించారు. ప్ర.వ్య.లో నికరాదాయం రూ.48 వేలు రాగా, రూపాయి ఖర్చుకు 2.3 రూపాయల ఆదాయం వచ్చింది. ర.వ్య.లో నికరాదాయం రూ.35,140 రాగా, రూపాయి ఖర్చుకు 1.2 రూపాయలు మాత్రమే ఆదాయం వచ్చింది. ప్రధాన పంటలన్నింటిలో సాగు ఖర్చును కనీసం 5-10% తగ్గిస్తుంది. మరికొన్ని పంటల్లో, కొన్ని రాష్ట్రాల్లో 20-55% వరకు తగ్గింది. ప్రకృతి వ్యవసాయం రైతులు, వినియోగదారుల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. నేలల్లో సేంద్రియ కర్బనం 1947లో 2.5% ఉండేది. ఇప్పటికి 0.4%కి తగ్గింది. ప్రకృతి వ్యవసాయం దీన్ని 45% వరకు పెంచుతుంది.‌నీరు, విద్యుత్‌లో 50-60% ఆదా అవుతుంది.‌కర్బన ఉద్గారాలను 55-85% తగ్గిస్తుంది.‌పశువులను ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పెంచటం రైతులకు లాభదాయకంగా ఉంటుంది. పంటల వైవిధ్యం, అంతరపంటలు, బహుళ అంచెల పంటలతో వ్యవసాయా దాయ భద్రత, పోషకాహార భద్రత పెరుగు తాయి. రసాయనిక సేద్యం ఏకపంట సాగుతో పోలిస్తే 20-40% అధిక నికర ఆదాయం వస్తుంది.జీవామృతం.. 48 గంటలు పులిస్తే చాలు!జీవామృతం కోసం పేడ, మూత్రం, పప్పుల పిండి, బెల్లం, మట్టిని డ్రమ్ము నీటిలో కలిపిన తర్వాత 2-3 రోజులు పులియబెట్టి పంటలకు వాడుకోడానికి సిద్ధమైనట్లే. కలిపిన 48 గంటల్లో బ్యాక్టీరియా పూర్తిస్థాయిలో వృద్ధి చెందుతుంది. సిద్ధమైన జీవామృతాన్ని వేసవిలో 7 రోజుల వరకు, శీతాకాలంలో 8-10 రోజుల్లో వాడుకోవచ్చని నీతి ఆయోగ్ ప్రకృతి వ్యవసాయ శిక్షణ మాన్యువల్ చెబుతోంది.ప్రకృతి సేద్యానికి మార్గదర్శకంరసాయనిక వ్యవసాయానికి ఒక సుస్థిరమైన ప్రత్యామ్నాయం ప్రకృతి వ్యవసాయం. ఇటు సంప్రదాయ విజ్ఞానాన్ని అటు ఆధునిక పర్యావరణ విజ్ఞానాన్ని ఇముడ్చుకొని ప్రకృతి వ్యవసాయ పద్ధతులు రూపొందాయి. ప్రస్తుతం ఆధునిక వ్యవసాయంలో ఎదురవుతున్న సవాళ్లకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు దీటైన సమాధానాలు ఇవ్వగలవు. తక్కువ వనరులతో, తక్కువ ఖర్చుతోనే వ్యవసాయానికి సుస్థిరత చేకూర్చటం సాధ్యమని ఈ పద్ధతులు చాటి చెబుతున్నాయి. దేశవ్యాప్తంగా రైతులకు, విస్తరణ సిబ్బందికి ప్రకృతి సేద్య పద్ధతులపై శిక్షణ ఇవ్వటానికి ఈ మాన్యువల్ మార్గదర్శకంగా నిలుస్తుంది. శీర్షికలోని సమాచారం ప్రొఫెసర్ రమేష్ చంద్ యొక్క సహాయ సహకారాలు కరదీపక నుంచి సేకరించడం మరియు రైతులకు లాభం చేకూరుతుందని ప్రతి రైతు పూర్తి అవగాహన సరైన పద్ధతులు శిక్షణ స్థానిక వ్యవసాయ అధికారుల సాయ సహకారులతో అధిక దిగుబడులు అధిక లాభాలు పొందడానికి తగు సూచనలు సలహాలు వ్యవసాయ అధికార ద్వారా లాభాలు పొంది ఆర్థిక అభివృద్ధి పొందగలరని తెలుపుచున్నారు.



## మార్షల్ ఆర్ట్స్ లో మాసానిపల్లి విద్యార్థుల ప్రతిభ

**-అభినందించిన సర్పంచ్ బంటు సత్యనారాయణ**

**అందోలు, ఏప్రిల్07, (ప్రజాజ్యోతి):**విద్యార్థులు చదువుతోపాటు ఆత్మ రక్షణకు మార్షల్ ఆర్ట్స్ ఎంతో ఉపయోగపడుతుందని మాసానిపల్లి సర్పంచ్ బంటు సత్యనారాయణ అన్నారు. ఇటీవల చిట్కుల్ కేజీబీవీ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వ బాలికల అభ్యున్నతి కోసం నిర్వహించిన మార్షల్ ఆర్ట్స్ (సెల్ఫ్ డిఫెన్స్) కార్యక్రమం లో భాగంగా విద్యార్థులకు బెల్ట్ ఎగ్జామ్ నిర్వహించారు. ఇందులో మాసనపల్లి పాఠశాలకు చెందిన కీర్తన, లత, అక్షర అనే విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. వారికి బెల్టులు, ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాల ఆవరణలో విద్యార్థులను సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బంటు సత్యనారాయణ మాట్లాడుతూ.. నేటి సమాజంలో ఆత్మరక్షణకు అమ్మాయిలు తప్పనిసరిగా మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలన్నారు. నిజ జీవితంలో ఇది ఎంతో ఉపయోగపడుతుందన్నారు. శరీరక దృఢత్వంతో పాటు మానసిక దృఢత్వం ఏర్పడి జీవితంలో ఉన్నంత విజయాలు సాధిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఝాన్సీ రాణి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, మాస్టర్ మురళి, తదితరులు పాల్గొన్నారు.



## మోరీల నిర్మాణాలను అడ్డుకుంటే మా నివాసం ఎట్లా

**- మురికి కూపంగా మారిన అందోల్ డబల్ బెడ్ రూమ్ కాలనీ**

**- దోమల బెడదతో విష జ్వరాల వ్యాప్తి**

**- ఎన్నిసార్లు కంప్లైంట్ చేసిన ఎవరూ పట్టించుకోవడం లేదంటూ..**

**- రోడ్డుపై బైఠాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు**





**అందోలు, ఏప్రిల్07, (ప్రజాజ్యోతి):** మోరీల నిర్మాణాన్ని అడ్డుకుంటే మా నివాసం ఎట్లా? అంటూ మీడియా ముఖంగా అధికారులను డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు ప్రశ్నించారు. ఈ సందర్భంగా తమ కాలనీలో మౌలిక వసతుల కల్పన చేయాలంటూ మంగళవారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు రోడ్డుపై బైఠాయించి తమ నిరసనను వ్యక్తం చేశారు. కావాలనే కొందరు వ్యక్తులు మోరీల నిర్మాణం జరగకుండా అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మురికి కూపంగా డబల్ బెడ్ రూమ్ కాలనీ మారిందని దీంతో ఈ ప్రాంతంలో దోమల బెడద ఎక్కువై విష జ్వరాలు ప్రబలుతున్నాయని, తరచూ ప్రజలు రోగాల బడిన పడుతూ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇదే విషయమై పలుమార్లు ఎమ్మార్వో కు, కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేసినా ఫలితం లేకుండా పోయిందని, రాజకీయ నాయకులను కలిసి తమ గోడ వినిపించుకున్నా పట్టించుకునే నాథుడే లేడని వాపోయారు. అందోలు, జోగిపేట అనే భేద భావాలు తీసుకొస్తూ మోరీల నిర్మాణాన్ని అడ్డుకుంటున్నారని ఇదే కొనసాగితే తమ ఇళ్ల పట్టాలు జోగిపేటకు మార్చాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మోరీల నిర్మాణమైనా చేపట్టి తమ కాలనీని నివాసయోగ్యంగా మార్చాలని కోరారు. రాజకీయ దురుద్దేశంతో కక్ష సాధింపు చర్యలు సహేతుకం కాదని, మేము వ్యక్తిగతంగా ఎవరిపైనా ఆరోపణలు చేయదలచుకోలేదని మా సమస్యకు పరిష్కారం లభిస్తే అంతే చాలని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# సమన్వయంతో సర్వ మతాలు మెలగాలి

**ఈద్ మీలాప్ లో డిఎస్పీ ప్రసన్న కుమార్**



**మెదక్ (ప్రజాజ్యోతి ):** మెదక్ పట్టణంలోని క్రిస్టల్ గార్డెన్ లో మెదక్ మిల్లీ అసోసియేషన్, గంగా జమున తహెజీబ్, జమతే ఇస్లామి హింద్, ఆధ్వర్యంలో సోమవారం రాత్రి ఈద్ మీలాప్ కార్యక్రమం డాక్టర్ ఒమర్ ఖాన్ అధ్యక్షతన నిర్వహిం చారు ,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్, పట్టణ సిఐ మహేష్, లు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం రంజాన్ తర్వాత ఈద్ మిలాప్ నిర్వహించడం చాలా అభినందనీయమని, మెదక్ పట్టణం మెదక్ జిల్లా కులమతాలకు అతీతంగా అందరూ అన్ని వర్గాల ప్రజలు తమ తమ పండగలను కలిసిమెలిసి చేసుకోవడం అనేది ఒక మంచి సందేశాన్ని సోదర భావాన్ని పెంపొందిస్తుందన్నారు, మెదక్ పట్టణంలో మూడు రోజుల క్రితం జరిగిన ఘటన పట్ల ముస్లిం సోదరులు తీవ్రంగా ఖండించారు. ఆ నీచానికి ఒడిగట్టిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని ముస్లిం సమాజం డిమాండ్ చేశారని అన్నారు. చట్టం తన పని తాను చేసుకొని పోతుందని ఎవరు చట్టానికి అతీతులు కారని ఏ సమస్య వచ్చినా వెంటనే పోలీస్ శాఖకు తెలియపరచాలని వారు పేర్కొన్నారు , ప్రజల రక్షణ ధ్యేహంగా పనిచేస్తుందని అన్నారు,మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్,తెలుగు స్పీకర్ మహమ్మద్ రఫీ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు, మెదక్ చర్చ్ పాస్టర్ శాంతయ్య, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సతీష్ పటేల్, ఫార్మర్ పబ్లిక్ ప్రస్కుటర్ అడ్వకేట్ షేక్ ఫజల్,తదితరులు ప్రసంగిస్తూ కుల మతాలకతీతంగా ఎల్లప్పుడు మెదక్ పట్టణం సుభిక్షంగా ఉంటుందన్నారు.ఎవరో ఒకరిద్దరు చేస్తున్న ఘటన ద్వారా మొత్తం సమాజానికి చెడ్డ పేరు వస్తుందని తెలిపారు. మహమ్మద్ ప్రవక్త దయ, ప్రేమ, పేద ప్రజలకు మన ఇరుగు,పొరుగు ఉన్నవారు ఆకలితో ఉంటే వారికి కడుపునిండా భోజనం ఏర్పాటు చేయాల్సిన బాధ్యత కూడా మన మీద ఉంటుందని ఏ వస్తువు అయితే మన కోసం తీసుకుంటాము అటువంటి మంచి వస్తువే పేద వారికి కూడా తీసుకునే గుణం ప్రసాదించాలని ఎల్లప్పుడూ సందేశం ఇచ్చే వారిని ఏ మతానికి ఏ మత ప్రార్ధన మందిరాలకు హాని చేయకూడదని ఏ మతానికి కించపరిచే విధంగా వ్యవహరించొద్దని ఖురాన్ లో స్పష్టంగా ఉన్నదని వారు తెలిపారు ఖురాన్ , భగవద్గీత , బైబిల్ లు అయిన, ఒకే సందేశం ఇస్తుందని అదే సందేశం అందరూ సోదరా భావంతో మెలగాలని ఎటువంటి ఘర్షణలకు స్థానం లేకుండా ఉండాలనేదే ఈ యొక్క గ్రంధాల లక్ష్యమని తెలిపారు, ఈ ఘటన జరిగిన వెంటనే మెదక్ మిల్లి అసోసియేషన్ తీవ్రంగా ఖండించిందని ఇస్లాంలో అట్టి వారికి స్థానం లేదని తెలిపారు,ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల మత పెద్దలు, మున్సిపల్ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు, కార్యక్రమానికి విచ్చేసిన డీఎస్పీ ప్రసన్న కుమార్ ,, సీఐ మెదక్ మహేష్ , 28 వ మున్సిపల్ కౌన్సిలర్లకు, మత పెద్దలకు, శాలువాలతో ఘనంగా సన్మానించారు , కార్యక్రమం అనంతరం భోజన,షీర్ కుర్మ ఏర్పాట్లు చేశారు . కార్యక్రమంలో డాక్టర్ సూఫీ సుజాయత్ అలీ, ఫాజిల్ హుస్సేన్, సాదత్ అలీ జకీ, జర్నలిస్టులు మహ్మద్ రియాజుద్దీన్ ,నజీర్ అహ్మద్,అబ్దుల్ రావుఫ్ ,సయ్యద్ గఫ్ఫార్ నియజి,మౌలానా మీర్ అబిద్ అలీ,ముఫ్తీ సబర్ సాహెబ్ ,మీర్ జాఫర్ ఉల్ తాహిర్ , అడ్వకేట్ కరునాకర్ నజీబ్, వాజిద్, ముజీబ్,, మహ్మద్,నవీద్ సులేమాన్ బాబు,రెహ్మాన్,అఖిల్,షోయబ్, యూసుఫ్ అలి, తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత కంటి పరీక్షలు ఆపరేషన్లు సద్వినియోగం చేసుకోండి

**-19 గ్రామాల్లో 106 ఉచిత కంటి ఆపరేషన్లు-3 నెలల్లో 1100 మందికి ఉచిత కంటి పరీక్షలు**

**-కంటి వైద్య నిపుణులు డాక్టర్ ముదసీర్**






**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 7:** ప్రజల కంటి ఆరోగ్యాన్ని కాపాడేందుకు లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణఖేడ్ ఆధ్వర్యంలో, నేత్రం కంటి మరియు ఈఎన్టీ ఆసుపత్రి సహకారంతో నిర్వహిస్తున్న ఉచిత కంటి పరీక్షలు, ఆపరేషన్ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కంటి వైద్య నిపుణులు డాక్టర్ ముదసీర్ తెలిపారు. ఆయన ప్రజాజ్యోతితో మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాల్లో కంటి సమస్యలు రోజురోజుకూ పెరుగుతున్నాయని, చాలామంది నిర్లక్ష్యం కారణంగా చివరి దశలోనే వైద్యులను సంప్రదిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలకు సకాలంలో వైద్యం అందించాలనే ఉద్దేశంతో ఈ ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గత మూడు నెలల్లో 19 గ్రామాల్లో విస్తృతంగా శిబిరాలు నిర్వహించి సుమారు 1100 మందికి ఉచితంగా కంటి పరీక్షలు చేసినట్లు తెలిపారు. ఈ పరీక్షల్లో ముత్యబిందు (క్యాటరాక్ట్), చూపు సమస్యలు, కంటి ఇన్ఫెక్షన్లు వంటి అనేక సమస్యలను గుర్తించి తగిన చికిత్స అందించినట్లు వివరించారు. ముఖ్యంగా ముత్యబిందుతో బాధపడుతున్న 106 మంది రోగులకు నిజామాబాద్ జిల్లా బోధన్‌లోని లయన్స్ కంటి ఆసుపత్రిలో పూర్తిగా ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించి వారికి మళ్లీ స్పష్టమైన చూపు అందించినట్లు తెలిపారు. ఆపరేషన్ల కోసం రోగులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించి తీసుకెళ్లి, తిరిగి ఇంటి వరకు చేర్పిస్తున్నామని చెప్పారు. భోజన సదుపాయం కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఆపరేషన్ అనంతరం అవసరమైన మందులు, కళ్లజోడులు కూడా ఉచితంగా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో అవగాహన లోపం వల్ల చిన్న చిన్న సమస్యలను పట్టించుకోకపోవడం వల్ల భవిష్యత్తులో తీవ్రమైన సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కంటి ఆరోగ్యం ఎంతో ముఖ్యమని, చూపు కోల్పోతే తిరిగి పొందడం చాలా కష్టమని సూచించారు. ఈ నేపథ్యంలో లయన్స్ క్లబ్ మరియు నేత్రం ఆసుపత్రి సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో నిర్వహించే శిబిరాలకు హాజరై కంటి పరీక్షలు చేయించుకుని, అవసరమైతే వెంటనే చికిత్స పొందాలని సూచించారు. భవిష్యత్తులో మరిన్ని గ్రామాలకు ఈ కార్యక్రమాలను విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ చూపిస్తూ ఇలాంటి ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.అవసరం ఉన్న గ్రామాల్లో ఉచిత కంటి వైద్య శిబిరాలను నిర్వహించడానికి లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణఖేడ్ కట్టుబడి ఉందని లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాయి సంగమేశ్వర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు చేరువలోనే మెరుగైన వైద్య సేవలను అందించడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

ఉచిత కంటి పరీక్షలు, అవసరమైన వారికి శస్త్రచికిత్సలు కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ముందుగానే పరీక్షలు చేయించుకోవాలని, అవసరమైన చికిత్స పొందాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అలాగే, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ, గ్రామాల్లో ఎక్కడ అవసరం ఉంటే అక్కడ లయన్స్ క్లబ్ బాధ్యులను సంప్రదిస్తే ఉచిత కంటి వైద్య శిబిరాలను నిర్వహిస్తామని స్పష్టం చేశారు.







# మహిళా సమాఖ్య భవన స్లాబు పనులు ప్రారంభం

**- స్థానిక సర్పంచ్ ,జిల్లా సర్పంచుల పోరం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్**



**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్7:** కౌడిపల్లి మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న మహిళా సమైక్య భవనానికి మంగళవారం గ్రామ సర్పంచ్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ స్లాబు పనులు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణ గౌడ్ మాట్లాడుతూ మహిళా సమైక్య భవనం త్వరత్తేగతి నా పనులు పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలన్నారు మహిళా సమైక్య మహిళలకు భవనం అందుబాటులోకి వస్తే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తపరిచారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్వేతా మల్లికార్జున్ వార్డు సభ్యులు లక్ష్మీ శరత్ నాయకులు రమేష్ గౌడ్ రాగుల భూమయ్య పటేల్ వెంకటేశ్వరరావు బచ్చలి నాగరాజు రమేష్ కుమార్ అశోక్ నాయక్ కారోబార్ ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీ

**-ర్యాలీ ప్రారంభించిన సర్పంచ్ ,సర్పంచుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు చంద్రం కృష్ణ గౌడ్**

కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్7: ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం వైద్యులు వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు ర్యాలీని స్థానిక సర్పంచ్ మండల సర్పంచ్ల కూర అధ్యక్షుడు జిల్లా సర్పంచుల పోరం ఉపాధ్యక్షులు చంద్రం కృష్ణ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ర్యాలీని ప్రారంభించారు ఈ సందర్భంగా కృష్ణ గౌడ్ మాట్లాడుతూ సమాజంలో వైద్యుల సేవలు వెలకట్టలేనివని ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలంటే వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు వైద్యులకు వైద్య సిబ్బందికి ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్




డాక్టర్ శ్రీకాంత్ హెల్త్ సూపర్వైజర్ రమేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన




ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్: సంగారెడ్డి, ఏప్రిల్ 7,2026 : ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన 5కే రన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ 5కే రన్ కార్యక్రమం మెడికల్ కాలేజీ నుండి ఐ బి వరకు కొనసాగింది .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ... ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు పలు ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఆరోగ్యకరమైన జీవన విధానం ద్వారా మాత్రమే వ్యక్తిగతంగా, సామాజికంగా అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. సాధారణంగా 40-50 ఏళ్ల తర్వాతే ఆరోగ్యంపై శ్రద్ధ పెరుగుతుందని, కానీ ప్రస్తుత యువత ముందుగానే ఆరోగ్యంపై దృష్టి సారించడం శుభపరిణామమని పేర్కొన్నారు. భవిష్యత్ తరాల కోసం వైద్యులు సరైన జీవనశైలిపై మార్గదర్శకాలు అందించాలని సూచించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించినట్లుగా, సమతుల్య ఆహారం, వ్యాయామం, పరిశుభ్రత, మానసిక ప్రశాంతత ఆరోగ్యానికి ప్రధాన అంశాలు. యువత ఈ అంశాలను పాటించడం ద్వారా భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలవాలని తెలిపారు . ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ, ప్రతి వ్యక్తి శాస్త్రీయ దృక్పథంతో జీవించాలని, జీవనశైలిని మార్చుకొని ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. శాస్త్రసమ్మత జీవనశైలిని అనుసరించడం ద్వారా అనారోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు. రోజువారీ జీవితంలో ఒత్తిడి, చిరాకు వంటి సమస్యలను తగ్గించుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. యువత ఆరోగ్య పరంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాండు, ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రకాష్ రావు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ వసంతరావు, డీఎస్పీ సత్తయ్య, అధికారులు, ప్రజాప్రతినిధులు, యువజన సంఘాలు, మెడికల్ విద్యార్థులు మరియు ప్రజలు పాల్గొన్నారు.



# బాటసారులకు చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

**తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ మాజీ ఉపాధ్యక్షులు గౌరీ శంకర్**

తొర్రూరు, ఏప్రిల్ 7 ( ప్రజా జ్యోతి ): బాటసారులు, ప్రజలు, ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మాజీ ఉపాధ్యక్షులు ప్రొద్దుటూరు గౌరీశంకర్ అన్నారు మంగళవారం స్థానిక బస్టాండ్ సెంటర్లో పోలీస్ సబ్ కంట్రోల్ రూమ్ ముందు శ్రీ వాసవి దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు మచ్చ సురేష్ తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ అధ్యక్షులు చలువాది సత్యనారాయణ మాట్లాడుతూ దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో చలివేంద్రంలో త్రాగునీరు తో పాటు చల్లని మజ్జిగను కూడా ఏర్పాటు చేశామని , దాతలు తమకు ఏదైనా ప్రత్యేక రోజును తెలియజేసి రూ 1016 లు ఇస్తే ఆ రోజు వారి



పేర్లు బోర్డుపై ప్రదర్శించడం జరుగుతుందని, ఈ వైశాఖ మాసంలో త్రాగునీరు మజ్జిగ వితరణ కూడా ఎంతో ఫలితాన్ని ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగేశ్వరరావు , బోనగిరి శంకర్ ,నాల్ల కృష్ణమూర్తి, దారం కుమారస్వామి, వాసవి క్లబ్ మాజీ ప్రధాన కార్యదర్శి ఇమ్మడి రాంబాబు, పాల్గొన్నారు.

# బీజేపీ కీలక నేత చంద్రశేఖర్‌నుకలిసిన రామ్మోహన్ గౌడ్

తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 07:భారతీయ జనతా పార్టీ తెలంగాణ



రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా నియమితులైన వర్గంటి రామ్మోహన్ గౌడ్ మంగళవారం రాష్ట్ర బీజేపీ కార్యాలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా బిజెపి పార్టీ సంఘటన ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి, శాలువా సత్కరించి, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా రామ్మోహన్ గౌడ్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ కార్యకలాపాలను మరింత బలోపేతం చేసేందుకు కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. పార్టీ ఇచ్చిన బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తూ, నాయకత్వం ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తన వంతు పాత్ర పోషిస్తానని చెప్పారు.పార్టీ నాయకత్వం పట్ల విశ్వాసాన్ని వ్యక్తం చేసిన ఆయన, భవిష్యత్తులో పార్టీ అభివృద్ధికి శ్రమిస్తూ కార్యకర్తలతో కలిసికట్టుగా ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం

**అన్ని దానలకన్నా అన్న దానం మిన్న**

**జాతరలో భక్తులకు అన్నదానం నిర్వహించిన పూర్వ విద్యార్థులు**



అల్లాదుర్గం ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి): అల్లాదుర్గం.. ప్రసిద్ధి చెందిన బేతాళ స్వామి జాతర ఉత్సవాలలో భక్తుల సౌకర్యార్థం మంగళవారం పూర్వ విద్యార్థులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సమాజానికి సేవ చేయడానికి తమ వంతు సహకారం అందిస్తామని అల్లాదుర్గం ప్రభుత్వ పాఠశాలలో 1996..97 పూర్వ విద్యార్థులు ఆదర్శంగా నిలిచారు. జిల్లాలో పేరుగాంచిన అల్లాదుర్గం బేతాళ స్వామి జాతర ఉత్సవాలలో భాగంగా ప్రధాన ఘట్టమైన ఎడ్లబండ్ల ప్రదర్శన సందర్భంగా భక్తులకు , రాగి జావా, వాటర్ ప్యాకెట్లు,, తో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము చదువుకున్న చదువులకు సార్థకత చేకూర్చుకుంటూ ముందుకు వెళ్తామని, ఒకరి కోసం ఒకరు తోడుగా ఉంటూ స్నేహితులం అందరం కలిసికట్టుగా ఉంటూ ఇతరులకు సేవా కార్యక్రమాలు చేపడుతూ అందరికీ ఆదర్శంగా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బ్రహ్మం, సిద్దేశ్వర్ , వీరేశం ,అరవింద్, బేతయ్య ,ఉమారాణి మమత, వీణ ,లావణ్య, నీరజ, కరుణ, సరస్వతి ,తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కపూట పనికి అనుమతినివ్వండి

తొర్రూరు, ఏప్రిల్ 7 ( ప్రజా జ్యోతి ):గత వారం రోజులుగా పగటిపూట భారీగా పెరిగిన ఎండల కారణంగా మున్సిపల్ కార్మికులకు ఒక పూట పనికి అనుమతినివ్వాలని తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (టి యు సి ఐ అనుబంధం) ఆధ్వర్యంలో మంగళవారం తొర్రూరు మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షులు టి యు సి ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి మాట్లాడుతూ గత వారం రోజులుగా 35 డిగ్రీల సెల్సియస్ ఎండలు పెరిగినందున మధ్యాహ్నం రెండు గంటలకు డ్యూటీ చేయడానికి వచ్చే కార్మికులపై ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే ప్రమాదం ఉందని అన్నారు. పెరిగిన ఎండలలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు శరీరంలో నీటి నిలువలు తగ్గిపోయి ఎండ దెబ్బ వడదెబ్బ తగిలి అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని అన్నారు.